# నిర్ణయం

**కామినేని కృష్ణకుమారి**

మాధవ్ ఆఫీసులో కూర్చుని ఫైళ్ళ మీద సంతకాలుచేస్తూ బిజీగావున్న సమయంలో ప్యూన్ ఉత్తరం తెచ్చి అతని టేబుల్ మీద పెట్టి వెళ్ళిపోయాడు. బిజీ వర్క్ కంప్లీటయ్యాక ఉత్తరం తీసి చదువుకున్నాడు.

చిరంజీవి మాధవ్‌ను దీవించి వ్రాయుట క్షేమం నీవూ క్షేమమేనని భావిస్తాము. ముఖ్యంగా నీకు రాసేదేమంటే పెళ్ళివి గురించి నీ నిర్ణయ మేమిటో ఇంతవరకూ మాకు తెలుపలేదు పెళ్లి చేస్తామంటూ వచ్చే ఆడపిల్లల తండ్రులకు సమాధానం చెప్పలేక సతమతమౌతున్నాము. ఇవాళ మనింటి చుట్టూ తిప్పించుకోవడం కాదు, రేపు ముగ్గురాడపిల్లల తండ్రిగా నేనూ ఎందరి ఇళ్ళ చుట్టూనో తిరగాల్సివుంది. ఎన్ని వ్యయ ప్రయాసల కోర్చి నీకు డిగ్రీ చెప్పించామో, నీ కొచ్చే కట్నం డబ్బుతో ఆడపిల్లల పెళ్ళిళ్ళు చెయ్యాలని ఎంత ఆశతో ఎదురు చూస్తున్నామో నీకు తెలియనిది కాదు. ఈ యేటితో మన నీరజ బి.ఏ. కంప్లీటవుతుంది. ఆడపిల్లను ఇంక వుంచదలుచుకోలేదు. ఈ మధ్య నా ఆరోగ్యం కూడా ఏమంత బాగుండటంలేదు అందుకే మీ ఇద్దరి పెళ్ళిళ్ళుచేసి బాధ్యతలు తీర్చుకోవాలనుకుంటున్నాను. ఇంటి పరిస్థితుల్ని అర్థం చేసుకుని, నీరజ పెళ్ళి గురించి ఆలోచిస్తే నువ్వు పెళ్ళిని వాయిదా వెయ్యవనే అనుకుంటున్నాను. ఇంతకంటే నీకు చెప్పాల్సింది కూడా ఏమీలేదు. నీ సమాధానం కోసం ఎదురు చూస్తుంటాను.

ఇట్లు
నీ తండ్రి
వెంకట్రామయ్య.

చదవడం ముగించిన మాధవ్ భారంగా నిట్టూర్చాడు. యెదలోపలి పొరల్లో సరళ కదలాడుతోంది. "సరళా నేను తెలియక చేసిన చిన్న పొరపాటుకు అనుక్షణం నన్నే తలుచుకుని కుమిలిపోతున్న నీ జీవితంలో మళ్ళీ నేనే వెన్నెలలు పూయించాలనుకుంటున్నాను. నీకు జరిగిన అన్యాయానికి నేను బాధపడని క్షణమంటూ లేదు అందుకే కష్టపడి చదివి డిగ్రీ పొంది ఉద్యోగం సంపాదించుకున్నాను జీవితంలో పెళ్ళంటూ చేసుకుంటే నిన్నే చేసుకొంటాను. లేదా ఇలా బ్రహ్మచారిగానే వుండిపోతాను అని నిర్ణయించుకున్నాడు.

కాని సరళను చేసుకుంటే కట్నం డబ్బురాదు మరి నీరజ పెళ్ళి ఎలా చెయ్యాలి ? అని ఆలోచనలో పడిపోయాడు ఇంతలో రవీంద్ర వచ్చి టేబుల్ మీద ఫైళ్ళు తీసుకెళ్తుంటే అతని మైండ్‌లో తళుక్కున ఓ ఆలోచన మెరిసింది. "చూడు రవీంద్రా నీతో కొంచెం మాట్లాడాలి సాయంత్రం నా రూమ్‌కు రా" అన్నాడు రవీంద్ర అలాగేనని వెళ్ళిపోయాడు.

సాయంత్రం ఆఫీసవగానే రూమ్‌కు చేరుకుని బట్టలు మార్చుకుని ముఖం కడుక్కుని స్టౌ అంటించి కాఫీ పెట్టి ఫ్లాస్క్‌లో పోసి రవీంద్ర కోసం ఎదురు చూస్తూ కూర్చున్నాడు. అరగంట తరువాత రవీంద్ర వచ్చాడు. కూర్చోమని కుర్చీ చూపిస్తే అతను కూర్చోటానికి మొహమాటపడుతుంటే "ఫరవాలేదు ఇది ఆఫీసుకాదులే కూర్చో మని" రెండు కప్పుల్లో కాఫీపోసి అతనికొక కప్పు అందించి తానొకటి తీసుకుని "నీవు పెళ్ళి చేసుకోవడానికి మేనరికంగాని ఇతర్రా ఎవరయినా అమ్మాయిలున్నారా ? లేక బయట సంబంధమే చేసుకోవాలా ?" అని అడిగాడు మాధవ్.

"పర్మనెంటు ఉద్యోగం దొరికేవరకూ పెళ్ళి చేసుకోకూడదని నిర్ణయించుకున్నానండి అందుకే ఆ విషయం గురించి అంతగా ఆలోచించలేదు. మా మేనమామకు ఆడపిల్లలు లేరు. తెలిసిన సంబంధాలు కూడా ఏమీలేవు. బయట సంబంధమే చేసుకోవాలి. నాకు అమ్మా, నాన్నా చిన్నప్పుడే పోయారు మేనమామ చేరదీసి తన కొడుకులతో పాటు నన్నూ స్కూల్ ఫైనల్ వరకూ చదివించాడు ఆ తరువాత చదివించే స్తోమతులేక నన్నో కిరాణాషాపులో పనికి కుదిర్చాడు నేను పగలు కొట్లో పనిచేస్తూ రాత్రి పూట చదువుకుంటూ స్నేహితుల సహాయంతో ప్రయివేటుగా బి.ఏ. వరకూ చదివాను. డిగ్రీ చేతికొచ్చినా ఉద్యోగం దొరకలేదు మన ఆఫీసులో క్యాజువల్ లేబర్‌గా రెండేళ్ళనుండి వర్క్ చేస్తున్నాను. ప్రతి ఇంటర్వ్యూకి వెళ్తూ నిరాశతో తిరిగొస్తూ ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్నాను" అన్నాడు రవీంద్ర.

"ఒకవేళ ఉద్యోగం వస్తే వెంటనే పెళ్ళి చేసుకుంటావా ? లేక కొంతకాలం ఆగుతావా ?" అడిగాడు మాధవ్.

"పర్మనెంటు ఉద్యోగమంటూ దొరకాలిగాని వెంటనే పెళ్ళి చేసేసుకుంటానండి వంట చేసుకోలేక చచ్చిపోతున్నాను" నవ్వుతూ అన్నాడు రవీంద్ర.

"మా చెల్లెలు నీరజ వుంది. బి.ఏ. ఫైనలియర్ చదువుతోంది. టైపు, షార్ట్‌హాండ్ పాసయింది. అందచందాల గురించి నేను చెప్పనవసరం లేదు. ఫొటో వుంది. చూపిస్తాను మన డివిజనలాఫీసులో యల్.డి.సి. నారాయణకు ఈ నెలాఖరుకు ప్రమోషన్ వస్తుంది. అతని పోస్టులో నిన్ను అప్పాయింట్‌మెంటు చెయ్యమని చీఫ్ ఇంజనీర్‌గారికిచెప్పి చేయిస్తాను. కట్నం విషయంలో నీ అభిప్రాయం చెబితే మా నాన్నగారికి ఉత్తరం రాస్తాను" అన్నాడు మాధవ్.

తను ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఉద్యోగం, దానితోపాటు వధువు కూడ దొరుకు

**ఏకాగ్రతతో పనిచేస్తున్నందున వారిరువురూ అతని రాకను గుర్తించలేదు. మాధవ్ తదేకంగా కళ్ళు రెపరెపలాడిస్తున్న సరళనే చూస్తున్నాడు. చిన్నప్పటి పోలికలు ముఖంలో ద్యోతకమౌతుంటే ఎంత అందగా ఉంది.**




తుందనుకునేసరికి రవీంద్రకు చాలా సంతోషం కలిగింది. సమానమైన డిగ్రీ వుందనుకుని ఏదో ఉద్యోగం దొరక్కపోదు. అనుకుని కట్నం కావాలని పనికి లేదు మామయ్యకిష్టమైతే చాలండి చేసేసుకుంటాను" అన్నాడు.

మాధవ్ సూట్‌కేస్ వెదికి నీరజ ఫోటో తెచ్చి అతనికిచ్చాడు. రవీంద్ర ఫోటో చూసి సంతృప్తి చెందినట్లు అతని ముఖకవళికలే చెబుతున్నాయి. రవీంద్ర వెళ్ళాక మాధవ్ తండ్రికి తన పెళ్ళి గురించి ప్రస్తావించక "నీరజ కోసం వరుడ్ని వెతికానని మన కులంవాడేనని, నీరజ గురించి మీరేమీ దిగులుపడొద్దని" రాశాడు.

మర్నాడు తనంటే ఎంతో అభిమానంగా వుండే చీఫ్ ఇంజనీర్ గారిని పర్సనల్‌గా కలిసి "తన తెలియక చేసిన చిన్న పొరపాటువల్ల ఓ అమాయకురాలైన ఆడపిల్ల జీవితం అంధకారమయం కావడం పరిగణించి కట్నం ఇచ్చుకోలేని ఆ పేదరాలును పెళ్ళిచేసుకోవాలన్న తన నిర్ణయం వివరించి నారాయణ పోస్టులో రవీంద్రను అపాయింట్‌మెంటు చెయ్యాలని చెప్పాడు. అంతావిన్న ఆయన మాధవ్‌నెంతో అభినందిస్తూ

"తప్పకుండా రవీంద్రకు ఉద్యోగం ఇస్తానని" ప్రామిస్ చేసాడు

నెలరోజులకు రవీంద్ర ఉద్యోగంలో జాయినయ్యాడు. అతని మేనమామను కలిసి అన్ని విషయాలూ మాట్లాడగా ఆయన "ఉద్యోగం దొరికి వాడో ఇంటివాడవడం నాకూ సంతోషంగానేవుంది. పిల్లనిచ్చి చేసుకుంటే మేం భార్యాభర్తలం పెళ్ళి పెద్దలుగా నిలబడి జరిపిస్తాం" అన్నాడు. సంతోషంతో తిరిగొచ్చారిద్దరూ.

నీరజా, రవీంద్రా ఒకరినొకరు చూసుకుని ఇష్టపడిన మీదట ముహూర్తం నిశ్చయించడం పెళ్ళవడం చకచక జరిగిపోయాయి. పూలమాలతో ఇరువురూ వంగి మాధవ్ పాదాలకు నమస్కరిస్తుంటే, చిలకా గోరింకల్లా చిరకాలం వర్ధిల్లండని శిరసులమీద అక్షంతలుజల్లి జేబులో వున్న నీరజ పేరుమీద వేసిన అయిదువేల రూపాయల బ్యాంక్ పాస్‌బుక్ తీసి నీరజ చేతిలో వుంచాడు.

"గురుగారూ ఏమిటిది? ఒద్దని రవీంద్ర ఎంత చెప్పినా వినకుండా పసుపు, కుంకుమల క్రింద ఇస్తున్నాను తీసుకోవాలని" బలవంతాన అతని చేతిలో వుంచాడు. నీరజ మాధవ్ భుజంమీదవాలి "అన్నయ్యా మనిద్దరి పెళ్ళిళ్లూ కలిసి జరగాల్సింది. నా ఒక్క పెళ్ళిచేసి బాధ్యత తీర్చుకున్నావంటే నువ్విలా బ్రహ్మచారిగానే వుండిపోతావేమోనని నాకు భయంగా వుందంటూ" బావురుమంది. "లేదమ్మా తప్పకుండా చేసుకుంటాను. ఇలాగే పుష్పమాలంతో సతీసమేతుడ్నై వచ్చి నీ ఆశీర్వాదం తీసుకుంటాగా" అన్నాడు. నీరజ ఆనందంగా నవ్వింది.

ఆరాత్రి తల్లి, తండ్రీ ఇరువురూ అతన్ని కూర్చోపెట్టి గట్టిగా అడిగారు. "బాబూ ఇంజనీర్ చదువు సొంతం కాకుండానే ఎంతోమంది ఆడపిల్లల తండ్రులు లక్షల కట్నం గుమ్మరించి కొనుక్కుపోతున్నారు. నువ్వేమో డిగ్రీ కంప్లీట్ చేసి, మూడేళ్ళనుండి ఉద్యోగంచేస్తున్నా పెళ్ళికి సుముఖత చూపడం లేదు లక్షాధికారులంతా మా పిల్లనిస్తాం, మా పిల్లనిస్తామంటూ ఇంటిచుట్టూ తిరుగుతున్నారు. "అంతంతగొప్ప సంబంధాలు వస్తుంటే మీ అబ్బాయి పెళ్ళెందుకు చేసుకోవడం లేదు? ఎవరినన్నా ప్రేమించాడా? లేక పెళ్ళి కూడ అయిపోయిందా?" అని నలుగురూ అడుగుతుంటే తలెత్తుకోలేకుండావున్నాము. అసలు పెళ్ళిని గురించి నీ ఉద్దేశ్యం ఏమిటో చేసుకుంటావో లేదో చెప్పురా" అంది తల్లి. "చేసుకుంటానమ్మా" అన్నాడు మాధవ్ "ఎప్పుడురా చేసుకునేది? ముదురుబెండకాయమాదిరి ముప్పైఏళ్ళుకూడా నిండుతుంటే" కోపంగా అంది తల్లి "తమ్ముడికి, చెల్లెళ్ళకు పెళ్ళిళ్ళుచేసి" అన్నాడు. "అప్పటి వరకూ వయసనేది వుంటుందేమిటిరా? ఏయీడుకా వేడుక అందంగాని" అంది తల్లి "ఏకారణంచేత వాయిదా వేస్తున్నావో చెప్పురా. నిన్ను ఒత్తిడి చెయ్యడం మానేస్తాం" అన్నాడు తండ్రి. మాధవ్ మాట్లాడక మౌనంగా వుండిపోయాడు "పోనీ ఏ అమ్మాయికైనా మనసిచ్చావేమో అదన్నా చెప్పురా" అంది తల్లి. "అవునమ్మా" అన్నాడు మాధవ్. "నిజంగా" రెట్టించాడు తండ్రి "నిజమేనన్నాడు" "మనసిచ్చినప్పుడు ఆగడం ఎందుకు? పెళ్ళి చేసుకోవచ్చుగా?" అడిగాడు తండ్రి "ఆ అమ్మాయి నా ఉద్యోగానికి, హోదాకి తగినంత కట్నం ఇచ్చుకోలేని పేదరాలు. అందుకే చెల్లెళ్ళ, తమ్ముడికి పెళ్ళిళ్ళుచేసి, నేను చేసుకోవాలనుకుంటున్నాను" అన్నాడు అది విన్న వారిరువురూ మండిపడ్డారు. "ఆశలన్నీ నీమీద పెట్టుకునివున్న ఆస్తికాస్తా అమ్మి నిన్ను ఇంజనీర్‌ను చేస్తే కన్నూ మిన్నూ కానక ఒళ్ళు మరచి పేదపిల్లను ప్రేమిస్తావా? ఇంటి పరిస్థితేమిటో అంత తెలియకుండా ఆ అమ్మాయినెలా ప్రేమించావ్? ఇప్పుడు నువ్వేదో పెద్ద ఆదర్శవాదినంటూ చెల్లెళ్ళ పెళ్ళి కోసం నేను చేసుకోనని అందమైన కబుర్లు చెబుతున్నావా? అప్పటివరకూ ఆ అమ్మాయి నీకోసం వుంటుందా? వాళ్ళవాళ్ళు వుండనిస్తారా?" అని అన్నారిద్దరున్నూ. వాళ్ళకేం సమాధానంచెప్పాలో తోచలేదు. అందుకే మౌనంగా వుండిపోయాడు. కొడుకు చేసిన పనికి వాళ్ళకు చాలా కోపం వచ్చింది. ఇన్నాళ్ళూ వాళ్ళు కన్నకలలు కూలిపోగా బాధగా నిట్టూర్చుతూ లోపలికెళ్లిపోయాడు.

ఉదయం బయలుదేరి వస్తుంటే తండ్రి స్టేషన్ వరకూ వచ్చి సాగనంపుతూ "ఒరే మాధవ్ నేనూ, మీ అమ్మా ఓ నిర్ణయానికి వచ్చాము రా. నీ జీవితం అడవిగాచిన వెన్నెలవడం మేము చూడలేకుండా వున్నాము అందుకని నీకొచ్చే జీతంలో సగం మాకు పంపుతూ, మిగిలిన సగం జీతంలో ఆ అమ్మాయిని చేసుకుని సుఖపడుతూ బ్రతకరా. చెల్లెళ్ళు, తమ్ముడిగురించి నీకెటువంటి బాధ్యత అప్పజెప్పం" అన్నాడు. మాధవ్ "ఆలోచించుకుని ఉత్తరం" రాస్తానన్నాడు.

* * *

ఆలోచించగా తండ్రి చెప్పింది సబబేననిపించింది. తను సరళను చేసుకోవాలనుకున్నాడు. కాని సరళ తనను చేసుకుంటుందో లేదో తెలియదు. ఆనాటి సంఘటనతో తనమీద కోపం, ద్వేషంతో అసహ్యాన్ని నింపుకుందేమో మనసులో? ఎలా తెలిసేది అనుకోగానే స్నేహితుడు ప్రసాద్ చెప్పిన మాటలు జ్ఞాపకానికొచ్చాయి.




## పట్టభద్రుడు

"నాన్నా! పట్టభద్రుడు అంటే ఎవరు?" అడిగాడు బాబీ.

"పట్టాని భద్రంగా దాచుకునేవాడు" అన్నాడు వాళ్ళ నాన్న.

-బి.వి.ఎస్. బాబు (తెనాలి)

తప్పా? —మల్లిక్





## బిచ్చం

"అమ్మా బిచ్చం..." అన్నాడు బిచ్చగాడు.

"మడిలో వున్నాను; అలా గడప దగ్గ ఉంచి వెళ్ళు నాయనా..." అంది ఇల్లాలు

-కె. ప్రసాద్ (గుంటూరు)

"తను ఇంజనీరింగ్ చదివేటప్పుడు తన రూమ్మేటు ప్రసాద్. ప్రసాద్ వాళ్ళవూళ్ళో ఏదో వింత జరిగిందని వివరిస్తుంటే "ఏవూరన్నాడు తను."

"రామాపురమన్నాడు"

"అరే ఆ వూళ్ళో ఫలానా జానకమ్మగారు తెలుసా?" ఉత్సుకతతో అడిగాను తను.

"ఓ తెలియకేమి, మాబజారులోనే వుంటారు" అన్నాడు ప్రసాద్

ఆతృతగా వాళ్ళ వివరాలన్నీ అడిగాడు.

"ఆవిడగారి భర్త చనిపోయాడని, ఆర్థిక యిబ్బందుల్లో చాలా బాధపడుతున్నారని. అందువలన పెద్దచదువులు చదవలేక చిన్న, చిన్న ఉద్యోగాల్లో సెటిలయ్యారని, పెద్దమ్మాయి సరళకు తప్ప మిగిలిన నలుగురికీ పెళ్ళిళ్ళయాయని జానకమ్మగారు పెద్దకూతురుతో అక్కడే వుంటోందని" చెప్పాడు.

సరళకు పెళ్ళికాలేదు ఎలా అవుతుంది? తన చేసిన ఘోరమైన పనికి సరళ జీవితానికి జన్మాంతం మాయని మచ్చ ఏర్పడింది. అందుకే ఎవరూ సరళను పెళ్ళి చేసుకోరు ఇంక సరళ జీవితం. జీవితం అలా అడవిగాచిన వెన్నెలపడమేనా? జీవితాంతం తనను తలుచుకొని కుమిలి పోవలసిందేనా? అలా కాకుండా సరళను తను పెళ్ళిచేసుకుంటే? ఆమెకు తను చేసిన అన్యాయానికి న్యాయం చేకూర్చడమౌతుంది. అవును తను సరళనే పెళ్ళి చేసుకోవాలి "మీ అమ్మా, నాన్నా నీమీద పెట్టుకున్న ఆశలనేం చేస్తావ్? ముగ్గురి చెల్లెళ్ళ పెళ్ళిళ్ళు చెయ్యాల్సిన బాధ్యత నీమీదుంది. కట్నంలేని అమ్మాయిని చేసుకుంటే వాళ్ళగతేం కాను?" అంతరాత్మ నిలదీసి ప్రశ్నిస్తోంది. సరళకు అన్యాయంచేసి. వీళ్ళందరికోసం కట్నం తీసుకుని మరో అమ్మాయిని చేసుకుంటే తన మనశ్శాంతిగా జీవించగలడా? కేవలం జీవితాంతం సరళ రూపం తనను వెంటాడుతుంది. ఆవిధంగా తను సుఖంగా జీవించలేడు, మరేం చెయ్యాలి? బాగా ఆలోచించగా చివరికో పరిష్కారం దొరికింది "ప్రస్తుతం తనలోని కోరికలను చంపుకుని చెల్లెళ్ళకు తమ్ముడికి పెళ్ళిళ్ళుచేసి తరువాతే తను సరళను పెళ్ళి చేసుకోవాలి" అనుకున్నాడు అప్పటినుండి తన పెళ్ళి గురించి తొందరపడుతున్న తల్లి తండ్రులకు సరయిన సమాధానం చెప్పకుండా దాటేస్తూ ఆఫీసు టైమయ్యాక ఓ వర్క్‌షాపులో పనికిచేరి రేడియోలు, ఫ్యాన్లు రిపేరుచేస్తూ ప్రతిపైసా కూడబెడుతున్నాడు.

సగం జీతంతోపాటు ఈ అదనంగా కష్టపడిన డబ్బుకూడ పంపితే మిగతా ముగ్గురి పెళ్ళిళ్ళూ చెయ్యడం తండ్రి కేమంత కష్టంకాదు కనుక తను సరళను కలుసుకుని. తనను చేసుకోవడం ఇష్టమైనదీ, లేనిదీ అడిగి తెలుసుకోవాలి ఒకవేళ ఇష్టం లేదని తిరస్కరిస్తే సరళలా తనూ జీవితాంతం బ్రహ్మచారిగానే గడిపెయ్యాలి" అనుకుని రామాపురం బయలుదేరాడు

* * *

మనసు బాల్యంలోకి పరుగులు పెడుతోంది. "జానకత్త నాన్నగారికి సొంతచెల్లెలు నాయనమ్మ వెంట తను తరుచూ రామాపురం వెళుతూ వుండేవాడు. జానకత్తకు అయిదుగురు పిల్లలు రమణ. రవి కృష్ణ, సరళ, సుశీల. సరళ పుట్టినప్పటినుండి బొమ్మ తనకు పెళ్ళాం పుట్టిందని తెగముద్దు చేసేది. జానకత్త కూడా తనను సొంత బిడ్డలానే ప్రేమగా చూసేది. రమణా. తనూ ఒకే ఈడు వాళ్ళు. తను పసిపిల్లవాడుగా వున్నప్పుడు ఓసారి జానకత్త మా ఇంటికొచ్చిందట. అప్పుడు అమ్మకు తేలు కుడితే ఆ రోజంతా అమ్మదగ్గర విషంపాలు తాగకూడదని, జానకత్తే పాలిచ్చేది అందుకేనేమో తనంటే అంత ప్రేమ చూపించేది. రోజూ ఉదయం చల్ది ఒలికి చేతిలో వెన్న ముద్దలు పెట్టేది. మిగడ పెరుగు పెట్టేది సున్నుండలు, జంతికలు, వేరుశనక్కాయలు, సీమ చింతకాయలు, చెరకు గడలు, తాటి ముంజలు. ఒకటేమిటి తిన్నంత చిరుతిండి దొరికేది. ప్రొద్దున పూట చెరువు గట్టునున్న ఇసకలో పిచ్చుకగూళ్ళు కట్టుకోవడం, దాగుడు మూతలాడుకోవడం, చిటారు కొమ్మలెక్కి కోతి కొమ్మచ్చులాటలాడటం సాయంత్రం రోజూ నాయనమ్మ వెంట శివాలయంలోకి వెళ్ళి పూజారి పెట్టే ప్రసాదం తినడం రోజులెంత బాగా గడిచిపోయేవో తెలిసేది కాదు

ఓసారి వాళ్ళింట్లో ఏదో పేరంటం జరుగుతుంటే అమ్మా, నాన్న, నాయనమ్మ, తనూ, నీరజా వెళ్ళారు అమ్మా, జానకత్తా వాళ్ళంతా కలిసి వంటింట్లో అరిశలు వండుతున్నారు తలా కాస్త చలిమిడి పెట్టి అల్లరి చెయ్యకుండా దూరంగా వెళ్ళి ఆడుకొమ్మన్నారు.

సావిట్లోకెళ్ళి అంతా ఆడుకుంటున్నారు. రాజా పేదా. పులీ. మేకా, డాక్టరు, రోగి. అమ్మా నాన్నా ఆటలు మేమాడుకునేవి అన్ని ఆటలూ ఆడుకుని ఆఖర్న డాక్టరు, రోగి ఆట ఆడుకుంటున్నాము అంతకు ముందు ఎన్నిసార్లో రమణ నన్ను రోగిని చేసి తను డాక్టరుగా నా చేతిమీద పిన్నీసుతో పొడిచాడు. ఈసారి నేనే డాక్టరుగా వుంటాను. వాళ్ళందరినీ రోగులుగా వుండమన్నాను "కడుపు నొప్పి, కాళ్ళనొప్పి" అంటూ ఒక్కొక్కరూ ఒక్కో విధంగాచెప్తుంటే అందరికి చేతిమీద పిన్నీసుతో పొడిచి. నోట్లో కొద్దిగా చలిమిడి ముక్క వేస్తూ ఈ మాత్ర వేసుకోగానే తగ్గిపోతుంది. మళ్ళీ రేపు రండని పంపిం

జోకు

-మల్లిక్



చేస్తున్నాను ఆఖర్న సరళ వచ్చింది. సరళకు కళ్ళు బాగా కలిగాయి సుద్దలు సుద్దలుగా పుసులు తోడుతుంటే "డాక్టరుగారూ నా కంట్లో మందెయ్యరూ?" అని అడిగింది. నేను సరళను పడుకోబెట్టి ఆ ప్రక్కనే వున్న జిల్లేడు చెట్టు ఆకులు కోసి కొమ్మలకు కారుతున్న పాలు సరళ రెండు కళ్ళల్లో పోశాను "బావా నా కళ్ళు మంట పెడుతున్నాయని" సరళ అంటే "బావా అనకూడదు. డాక్టరుగారూ అనాలని ఎన్నిసార్లు చెప్పాలి?" అని కోప్పడి ఇలా మూడు పూటలు మందు వాడితే నీ కళ్ళు పూర్తిగానయమవుతాయి' అని చెప్పాడు తను. సరళ ఆఖరి రోగి కావడంతో అంతటితో ఆట ముగిసింది.

ఈసారి సరళ డాక్టరుగా వుండి మా అందర్నీ రోగులుగా వుండమంది. మళ్ళీ అంతా కడుపు నొప్పి కాళ్ళనొప్పని చెప్పడం. సరళ అందరికి మందిచ్చి ఆఖర్న నాకేం జబ్బో చెప్పమంది. నిజంగానే నా కళ్ళు మంటలుగావుండి దురద పెడుతుంటే కళ్ళు కలిగాయి మందు వెయ్యమన్నాను. సరళ నన్ను పడుకోబెట్టి జిల్లేడు కొమ్మల కోసం వెళ్ళింది. క్షణం ఆలస్యమైతే ఏం జరిగేదో తెలియదు సరిగ్గా అదేసమయానికి "ఐస్ ఫ్రూట్" అంటూ కేక వినిపించింది. పోలోమంటూ అంతా పరుగుతీసి ఐస్ ఫ్రూట్ వాడ్ని చుట్టేశాము.

ఆ రాత్రి సరళ తన కళ్ళు పోటు పెడుతున్నాయని ఏడుస్తుంటే జానకత్త "రెండు, మూడు రోజులలా పడుకోమంటూ" కసురుకుంది. ఉదయం లేస్తూనే సరళ కళ్ళు బాగా ఉబ్బిపోయి, అంటుకుపోయాయి. పక్క దిగి లేవలేకపోయింది. మామయ్య సరళను పట్నంతీసుకెళ్ళాడు. డాక్టరు మందులిచ్చి పంపించాడు. అలా వారం రోజులు హాస్పిటల్ చుట్టూ తిరిగినా సరళ కళ్ళు నయం కాలేదు పూర్తిగా చూపు కనిపించకుండా పోయింది. ఏం జరిగిందని ఆరాతీస్తే రమణగాడు నేను జిల్లేడు పాలు పోశానని చెప్పడం, అత్తయ్య నన్ను ఆవేశంతో చితకబాదడం. మర్నాటికి తనకు జ్వరం రావడం. అమ్మా, అత్తయ్యా పోట్లాడుకుని. అప్పటికప్పుడు బయలుదేరి రావడం జరిగిపోయింది. అప్పటినుండి తమ ఇంట్లో ఎవరూ కూడా రామాపురం వెళ్ళేవాళ్ళు కాదు. తనను వెళ్ళనిచ్చే వాళ్ళుకాదు "కళ్ళు పోగొట్టినందుకు ఆ వెధవకే ఇచ్చి పెళ్ళి చేస్తానని జానకత్త అన్నదని చెప్పిన నాయనమ్మతో అమ్మ బాగా పోట్లాడింది. ఆ తరువాత కొద్ది రోజులకే నాయనమ్మ చనిపోవడంతో జానకత్తగారి కబుర్లేమీ తెలిసేవి కావు. తనకు మాత్రం సరళకు చూపు పోయినందుకు ఎంతో బాధగా వుండేది. జ్ఞాపకం వచ్చినప్పుడల్లా తను డాక్టరై సరళ కళ్ళు నయంచెయ్యాలి అనుకునేవాడు బాల్యంలో అలా బాధపడినా. జ్ఞానం వచ్చాక ప్రసాద్ వలన జానకత్తగారి సంగతులు తెలిశాక తను పెళ్ళంటూ చేసుకుంటే సరళనే చేసుకోవాలనుకున్నాడు కాని తల్లీ, తండ్రికీ వాళ్ళను గురించి తలపడమే ఇష్టంలేనందున వాళ్ళ కోరికను కాదనలేక, సరళకు అన్యాయం చెయ్యలేక ఇంతకాలం అడకత్తెరలో పోకలా నలిగిపోతున్నాడు తండ్రి చెప్పిన సలహాతో సమస్య పరిష్కారమైంది ఇక సరళ అభిప్రాయం ఎలా వుంటుందో?" అనుకున్నాడు.

పరిచయమైన వూరైనందున సరాసరి దొడ్లోకెళ్ళిపోయాడు. తను ఇరవై రెండేళ్ళక్రితం చూసిన ఇల్లూ, దొడ్డే సావిడి, సావిడి ప్రక్కనే వున్న జిల్లేడు చెట్లు, చెక్కుచెదరకుండా అప్పటి లాగే వున్నాయి వరండాలో కూర్చుని ఇద్దరాడ వాళ్ళు అప్పడాలు చేస్తున్నారు. ఏకాగ్రతతో పని చేస్తున్నందున వారిద్దరూ అతని రాకను గుర్తించలేదు మాధవ్ తదేకంగా కళ్ళు రెపరెపలాడిస్తున్న సరళనే చూస్తున్నాడు చిన్నప్పటి పోలికలు ముఖంలో ద్యోతకమౌతుంటే ఎంత అందంగా రూపుదిద్దుకుంది అనుకుని ఆమె అందానికి ముగ్ధుడయ్యాడు. సరాసరి గుమ్మంలోకెళ్ళి "జానకత్తా బాగున్నారా" అని నవ్వుతూ పలకరించాడు

ఆజానుబాహువులావుండి సూట్‌కేస్ పట్టుకు నిలబడిన అతన్ని సడన్‌గా చూసిన జానకమ్మ ఆశ్చర్యపోతూ "ఎవరుబాబూ మీరు?" అంది.

"నేను వెంకట్రామయ్యగారి పెద్దకొడుకు మాధవ్‌ని" అన్నాడు.

"బాబూ మాధవా నువ్వా? ఎన్నాళ్ళకెన్నాళ్ళకు రావడం?" అని ఆత్రుతగా లేచి అతని చేతిలోని సూటుకేస్ అందుకుని కుర్చీ చూపించి కూర్చోమంది.

మాధవ్ కూర్చుని బూట్లు విప్పుకుంటూ లేచి వెళ్తున్న సరళను చూశాడు. పలకరించాలనుకున్నాడుగాని సిగ్గుఅడ్డుపడగా పలకరించలేకపోయాడు

జానకమ్మ గబగబ లోపలికెళ్ళి మంచినీళ్ళ గ్లాసుతెచ్చి అతనికిచ్చి "ఇంటివద్ద అమ్మా, నాన్న, గిరిజా వాళ్ళంతా బాగున్నారా?" అని అడిగింది

అంతా బాగున్నారని చెప్పాడు.

"మీ మామయ్య పోయినప్పుడన్నా కనీసం మీనాన్న వచ్చి పలకరించలేదు ఏపాపం చేసుకున్నామని మామీద ఇంతపగ పెంచుకున్నారో"ని కాసేపు బాధపడింది

తరువాత తనింటి పరిస్థితులన్నీ వివరించి



# ముందు

ఆ రోజే ఆర్టిస్ట్‌గా డ్యూటీలో చేరాడు కాకారావు.

అతని పని చూసి ఆశ్చర్యం వేసింది సూపర్‌వైజర్‌కి.

"ఇంతకుముందు ఏం చేసేవాడివి?" అడిగాడు

"గోడలకు సున్నం కొట్టేవాడిని" అన్నాడు కాకారావు.

-టి.వి. దుర్గారావు (మంతాడ)

పణుకు —మల్లిక్





## తేలిక

క్విజ్ ప్రోగ్రాం పూర్తి కావాస్తోంది. అన్ని జట్లకూ సమాన మార్కులొచ్చాయి. క్విజ్ మాస్టర్ చివరి ప్రశ్న వేశాడు.

"వంటింటి పనులలో అతితేలికఅయినది ఏమిటి ?"

చాలామంది రకరకాల సమాధానాలు చెప్పారు

మధు మాత్రం "పాలు తోడెయ్యడం" అన్నాడు చటుక్కున ఆరోజు తను మర్చిపోయిన విషయం గుర్తొచ్చి.

అతని జట్టుకి బహుమతొచ్చింది.

-సి. హెచ్. లక్ష్మీనరసింహారావు (హైద్రాబాద్)

బంధువులనబడే ప్రతిఒకరూ ఎక్కడ ఏసహాయం అడుగుతామోనని ముఖం తిప్పించేశారు కష్టపడి వున్నంతలోనే పిల్లలందరినీ కడతేర్చాను చివరికి కళ్లులేని కబోదిని పెట్టుకుని కాలం వెళ్ళ మారుస్తున్నానని చెప్పింది.

లోపల నుండి సరళ "అమ్మా భోజనం వడ్డించానని" చెప్పగానే జానకమ్మ చెంబుతో నీళ్ళు తెచ్చి "కాళ్ళు కడుక్కో బాబూ భోంచేద్దువుగాని" అంది మాధవ్ కాళ్ళు కడుక్కుని వేడి వేడిగా వున్న భోజనం ముందు కూర్చున్నాడు. జానకమ్మ విసనకర్రతో విసుర్తూ కొసరి. కొసరి వడ్డిస్తూ "ఉద్యోగం ఎక్కడ చేస్తున్నావు ? జీతమెంత. పెళ్ళయిందా, పిల్లలెంత మంది ?" అని అడుగుతుంటే ఫలానా చోట ఉద్యోగమనీ, జీతమింతని. ఇంకా పెళ్ళి చేసుకోలేదనీ. తన మనసులోని మాట ఆమెకు వినిపించాడు.

జానకమ్మ ఆశ్చర్యపోతూ "బాబూ దానికంత యోగ్యత లేదు మీ అమ్మా నాన్నకు ఇష్టంలేనిదే కళ్లులేని సరళను చేసుకుని నువ్వు సుఖపడేదేముంటుంది ? అన్ని విధాల లక్షణంగా వున్న అమ్మాయిని చేసుకుని సుఖంగా బ్రతుకు బాబూ" అంది జానకమ్మ " తండ్రికి, తనకూ మధ్య జరిగిన ఒప్పందాన్ని చెప్పి తన నిర్ణయాన్ని తెలిపాడు." "నువ్వెంతగా పట్టుబడుతున్నప్పుడు నేను కాదనేదేముంది ? దానికిష్టమైతే అలాగే చేసుకో బాబూ" అంది

మాధవ్ భోజనం చేసివచ్చి కుర్చీలో కూర్చున్నాడు జానకమ్మ అప్పడాల పిండి తీసుకుని పక్కింటి కెళుతూ "మాధవా మీ ఇరువురూ మాట్లాడుకుని ఒక నిర్ణయానికి రండి బాబూ" అని చెప్పింది

సరళ లోపల గదిలో ఒంటరిగా కూర్చుని వుంది. మాధవ్ గది గుమ్మంలో నిలబడి "సరళా బాగున్నావా ?" అని అడిగాడు. సరళ బాగున్నానని తల వూపి "అత్తయ్యా, మామయ్యా, నీరజా వాళ్ళంతా బాగున్నారా ?" అని అడిగింది "అంతా బాగానే వున్నారు." అన్నాడు. "ఇంత కాలానికి మమ్మల్ని చూడానికి కనీసం నువ్వైనా వచ్చావు అదే నాకు చాలా సంతోషంగా వుంది" అంది సరళ "నిన్ను మరచిన క్షణమంటూ వుంటేగా ? అనుక్షణం నా మనసులో నీవు మెదుల్తూనే వున్నావు నీ అంధత్వానికి కారకుడ్నయిన నామీద నీకు కోపం లేదా సరళా ?" అడిగాడు మాధవ్.

"నా దురదృష్టమే అలా వున్నప్పుడు పసితనంలో తెలియక చేసిన దానిలో నీ తప్పు మాత్రం ఏముంది ? నాకెలాంటి కోపం లేదు." అంది

"నిన్ను పెళ్ళి చేసుకుని నా జీవితాన్ని నీకు పంచివ్వాలనుకుంటున్నాను. నువ్వేమంటావు సరళా," అన్నాడు మాధవ్

"అమ్మతో చెబుతుంటే అంతా విన్నాను బావా. నేను చదువుకోలేదు పేదరాలిని. పైగా గుడ్డిదాన్ని. నీతో ఏ విధంగానూ సరితూగలేను అందుకే నీకు భార్యనయ్యే అర్హత నాకు లేదంటున్నాను. నీతో అన్నిట్లోనూ సరితూగగల అమ్మాయిని చేసుకుని జీవితాన్ని సుఖమయం చేసుకో బావా అత్తయ్య, మామయ్య అంతా సంతోషిస్తారు" అంది సరళ.

"సరళా నువ్వు పుట్టగానే నాయనమ్మ నాకు పెళ్ళాం పుట్టిందని చెప్పింది. నువ్వానాడే నాకు భార్యవైపోయావు నువ్వు కాదన్ననాడు పెళ్ళంటూ చేసుకోకుండా ఇలా బ్రహ్మచారిగానే వుండిపోతాను. నా జీవితం ఇలా అడవిగాచిన వెన్నెలవడం నీ కిష్టమేనా సరళా చెప్పు" అంటూ ఆమె చేతిని తన చేతిలోకి తీసుకున్నాడు

అతని స్పర్శతో శరీరం పులకించిపోతుంటే చప్పున సిగ్గుతో ముఖాన్ని రెండు చేతుల్లోను దాచుకుంది. మాధవ్ ఆమె భుజాలచుట్టూ చేతులు వేసి దగ్గరకు తీసుకుని "చెప్పు సరళా నీ అభిప్రాయం వినాలని నాకు చాలా తొందరగా వుంది" అన్నాడు తన చుట్టూ కంచుకోటలా బిగుసుకున్న అతని చేతుల్ని చూసుకుని అప్పటివరకూ జీవితం పొదున్న నిరాశ, నిస్పృహ తొలగిపోయి సంతోషం ముప్పిరికొనగా ఈ క్షణంనుండి ఈ సరళ నీదేబావా నీవు లేనిదే నేను లేను" అంది. అతనామెను గట్టిగా తన హృదయానికి హత్తుకుని ఆమె చెంపకు తన చెంపనురాస్తూ ఈ క్షణం కోసం ఎంతకాలం నుండి ఎదురు చూశానో, ఈ నాటికి నిజమైంది. ఈ మధురమైన సమయంలో నువ్వు మౌనంగా వుంటే నేను భరించలేను సరళా మాట్లాడు" అంటూ చెవిలో గుసగుసలాడుతున్న మాధవ్‌తో "బావా ఏం మాట్లాడమంటావ్ ? ఇన్నాళ్లూ నా అంత దురదృష్టవంతురాలు ఈ లోకంలో లేదని బాధపడేదాన్ని. ఇప్పుడు నా అంత అదృష్టవంతురాలు లేదని సంతోషం కలుగుతోంది ఆ ఆనందంలో మాటలు రావడంలేదు" అంది అది విన్న మాధవ్ మనసు అంతులేని ఆనందంతో పరవశిస్తుంటే ఆమె మోమును ముద్దులతో ముంచెత్తాడు ✻

స్లో

-ఎస్. రవిశంకర్

